★ అనాశ్వాసిత ★

బంగారమ్మ తెల్లవారినప్పటినుండీ కిటికీలో తలపెట్టి చూస్తున్నది. రెండు స్టేషనులు దాటినా బట్లరు కాఫీ తీసుకొని రాలేదు. కాఫీకొరకు ఎదురు చూడటములో ఎప్పుడో ఆమెకు కన్ను మలిగింది. పెట్టె ఖాళీగా కూడా ఉన్నదేమో - కాళ్లు చాపుకొని తలక్రింద చెయ్యి పెట్టుకొని పడుకున్నది.

ఆమెకు నిద్రలోకూడా అప్పుడప్పుడు కలుగుతూ వచ్చిన మెలకువలో - వేళకు కాఫీ అందలేదని తలనొప్పి జ్ఞాపకము చేస్తూ వచ్చింది. రైలుకుదుపుకు కన్ను వాలంతట అవే మాటలు పడిపోతున్నాయి. రైలు ఎన్ని స్టేషనులు దాటివచ్చిందో ఆమె గమనించలేదు. ఆమెకు మెలకువ వచ్చేటప్పటికి పెట్టె కొంత సందడిగా ఉన్నది. ప్రయాణీకుల మాటలు స్పష్టముగా వినబడుతున్నాయి.

"ఆమెకు వయసు ఎంత ఉంటుందనుకుంటావు?"

"పాతికేళ్లు ఉంటాయేమో!"

"ఆఁ! అట్లా కనబడుతుందిగాని ఇంకా ఎక్కువే ఉంటాయని నా ఊహ"

"అవునులే. ఈ రోజుల్లో ప్రతివాళ్ళ ముఖముమీది ముడతలు కనబడకుండాను - జుట్టు నెరవకుండాను జాగ్రత్త పడుతుంటే ఎదటివాళ్లు ఏం తెలుసుకో గలుగుతారు?"

"మనము ఇంకో సంగతి గమనించాలి. ఈకాలములో పదిహేనేళ్లకే తల నెరసిన

ఇల్లిందల సరస్వతీదేవి

వాళ్లుకూడా ఉన్నారు. వాళ్ల సంగతేమిటంటారు?"

ఆ సంభాషణ ఎవరినిగురించి అయినదీ ఆమెకు స్పష్టముకాలేదు. కాని ఇంకా ఏమి చెప్పుకుంటారో నన్న కుతూహలము మాత్రము కలిగింది. నిద్రపోతున్నట్లుగా పడుకున్నది.

ఆమెకు మెలకువ వచ్చినట్లు వాళ్లు గ్రహించి ఉండాలి. తరువాత గుసగుసలు తప్ప మాటలు ఆమెకు వినపడలేదు.

అంతలో బట్లరు వచ్చి పిలిచాడు. ఆమె దిగ్గున లేచి కాఫీ అందుకున్నది. తలవంచుకునే చేతిసంచీ తెరచి వక్కపలుకు నోట్లో వేసుకుంటూ తన తోడిప్రయాణీకులు నలుగురు ఉన్నట్లు గ్రహించుకున్నది. వాళ్లల్లో ఒకాయన సూటు వేసుకున్నాడు, మిగతా వాళ్లు దేశీయ వేషధారణలో ఉన్నారు. ఆమె లేచి కూర్చోగానే వాళ్లందరూ జాగ్రత్తగా సర్దుకొని పెద్ద మనుష్యులవలె- మర్యాదగా కూర్చున్నారు.

గాలి నిండుగాఉన్న సైకిలు టైరులాంటి తన దేహాన్ని ఆమె ఒకసారి తల యెత్తకుండా కలయజూసుకున్నది. చేతి బంగారు గాజులకాంతి దేహకాంతులలో కలిసిపోతూ ఉండటాన్ని పదేపదే చూసుకొని మురిసిపోయింది. వయసును లక్ష్యముచేయని తన దేహ దార్ఢ్యాన్ని బంగారమ్మ క్రీగంట గమనించుకున్నది. వెంటనే ఆమెకు ప్రయాణీకుల సంభాషణ జ్ఞాపకము వచ్చి దేహము జలదరించింది. ఆమె దానిని పైకి కనబడనీయకుండా సర్దుకుంటూ కిటికీలో తలపెట్టుకొని చూడటము మొదలుపెట్టింది.

ఉదయము ఎనిమిది గంటలు దాటుతున్నది. రైలు అతి వేగముతో విసురుగా వసుస్తున్నది. బంగారమ్మ తోటి ప్రయాణీకులు వాళ్ళల్లో వాళ్లయినా మాట్లాడుకోకుండా - కదలకుండా - కూర్చున్నారు.

బంగారమ్మకు ఈ వాతావరణము అతి ధారావ్రతములా కనిపించింది. ఆమె కటూ తోచక తోలుసంచీ తెరచి మరికొన్ని వక్కపలుకులను నోటికందించుకుంటూ ఉండగా - రైలు అకస్మాత్తుగా ఆగింది. చాలామంది ప్రయాణీకులు రైలు దిగి ఇంజనువైపు పరుగెత్తారు. బంగారమ్మ పెట్టెలోనుంచి కూడా ఇద్దరు ప్రయాణీకులు దిగివెళ్ళారు. మిగతా ఇద్దరూ అటు ర్దాలో కిటికీలలో తలలుపెట్టి చూస్తున్నారు. చూడటానికి వెళ్ళేవాళ్లు వెళ్లుతూ ఉంటే - చూసి వచ్చేవాళ్లు వస్తున్నారు.

'పాపము చిన్నవయసుదే - తల బాగా చితికిపోయింది. వేషము చూస్తే పాటకజనములో మనిషిలా లేదు' అనుకుంటూ పోతున్నారు.

ఒకగంట తరువాత మృతదేహాన్ని తొలగించి రైలు కదలటానికి ఏర్పాట్లు జరిగాయి. ప్రయాణీకులు ఎవరి స్థలాలలో వాళ్లు కూర్చున్నారు.

"పాపము! ఆ మనిషి ఎవరో - ఎట్లా పడ్డదో - ఎందుకు పడ్డదో!" అన్నాడొక ప్రయాణీకుడు. ఆయన ఆ దృశ్యము చూడటానికి స్వయముగా వెళ్ళకపోవటమువల్ల చూసినవాళ్ళను అడగటము మొదలు పెట్టాడు.

ఈ జీవితం యజమాని చేతిలో నెలకు సుమారు నూరు రూపాయలుమాత్రమే ఇవ్వగల చెక్కుబుక్కు... ఈసంసారం, ఆఫీసులనే అడకత్తెరలో దుర్భరంగా నలిగిపోతూన్న ఓ పోకచెక్క... ఈ కష్టాల నిరామరకల్ని జీర్ణించుకున్న ఓ నిరుపేద అస్థు పేపర్ను!

కొడుకు: నాన్నా నాన్నా ... ఇక చెప్పకు నాన్నా...నీ బాధ నా కవగతమయింది. మన జీవితం పదిహేడో ఎక్కమని అర్థమయింది. సాధన చేస్తేగాని ఈ జీవితం సాధ్యంకాదు. ఔను నాన్నా ఔను. తాతయ్య అన్నది నిజమేను. నేల కొరిగిపోతూన్న, ఈ బొంగరాన్ని ఇక నేనే నిలబెడతాను. మిమ్మల్ని కేంద్రంగా ఆధారం చేసుకొని, మీ జవసత్వాల ఆకర్షణలతో తిరిగిన ఈ ఇంటిలోని మెంబర్ల బొంగరాల కూటమి ఇక నన్ను కేంద్రంగా ఆధారం చేసుకొని వాయువేగ మనోవేగంతో తిరుగుతాయి. సంసారయాత్ర సుఖంగా సాగిస్తాయి. అనంతంగా అవరోధాలు లేకుండా ప్రయాణిస్తాయి.

తాత: బాగుందిరా బాగుంది. పోకిరీ పనులకే అలవాటుపడ్డ పరమాణువులకు, చాకిరీ ఎల్లా చేయాలో మప్పగల చాకచక్యం ఉందిరా నీకు!

తల్లి:

నా రతనాల తండ్రి

నా రతనాల తండ్రి!

★

★ అనాశ్వాసిత ★

"ఆ ప్రశ్నలు మమ్మల్ని అడిగితే మాకేం తెలుస్తుంది? ఏదో వల్లాము - అందరితో పాటు చూసివచ్చాము. తలంతా చితికిపోయింది" అన్నాడు వెళ్ళిచూసి వచ్చిన ఒకాయన.

"ఆ మనిషి వయసు ఎంత ఉంటుంది?" ఏదో కిటుకు తెలిసిన వాడి వలె ప్రశ్నించాడు మొదటి ప్రయాణీకుడు.

"ఏమో! ఆడవాళ్ల వయసు చప్పున చెప్పటము కష్టము. ఏమంత చిన్నదీ కాదు. ఏమంత పెద్దదీ కాదు" తన మామూలు ధోరణిలో అంటూ తటాలున బంగారమ్మను చూసి నాలుక కొరుక్కున్నాడు.

ఈ సంగతి గ్రహించని మరొకాయన "పిల్లలుకూడా ఉన్నారుట. వాళ్ళను వదలిపెట్టి రైలుక్రింద పడటానికి ఎంత ఇబ్బంది వచ్చిందో?" అన్నాడు.

వాళ్ల సంభాషణ దానంతట అదే ఆగిపోయింది. రైలు మరొక స్టేషనులో ఆగింది. అక్కడ ఇద్దరు స్త్రీలు ఎక్కారు. ఎక్కిన రెండు నిమిషాలకే 'ఏవూరు వెళ్లుతున్నా' రన్నది ఒకావిడ బంగారమ్మను చూసి. బంగారమ్మ చెప్పింది.

"అక్కడ ఎవరున్నారు?"

"మా అమ్మాయి ఉన్నది" ఆ మనిషి ముఖము చూడకుండా ముభావముగా అన్నది బంగారమ్మ.

"అయితే అమ్మాయి అక్కడ ఏంచేస్తున్నది? పెళ్లయిందా?" ఎంతో అవసరము ఉన్నట్లుగా - బంగారమ్మ జవాబు ఇచ్చి తీరాలన్నట్టుగా అడిగింది.

"మా అమ్మాయికి పిల్లవాడు. వాడి పుట్టిన రోజుకే నేను వెళ్లుతున్నాను" జవాబు చెప్పటము యిష్టము లేకపోయినా కనుబొమలు ముడివేసుకుంటూ జవాబిచ్చింది బంగారమ్మ.

ఆమె విస్మయపడి "మనమడికి పుట్టిన రోజా? మిమ్మల్ని చూసినవాళ్లు మీకు మనమలు ఉన్నారంటే నమ్మరు" తానేదో క్రొత్త విషయాన్ని తెలుసుకున్నట్లు ముఖము పెట్టి, నవ్వుతూ అందరి ముఖాల వంకా చూసింది.

ఈ సంభాషణను శ్రద్ధగా ఆలకిస్తున్న మగ ప్రయాణీకుల ముఖాలలో విస్మయము కనబడ్డది. వాళ్ళల్లో ఒకాయన 'నేను అప్పుడే అనుకున్నా. మీతో మాదసగా అన్నానుకూడాను' అన్నట్లు అందరివంకా చూశాడు. మగ ప్రయాణీకులలో అకస్మాత్తుగా మాటలు లేని సందడి ప్రారంభమైనది. మొదటినుండీ మాటలో ఉనికిలో వాళ్లు నిలుపుకొంటూవచ్చిన గాంభీర్యము మర్యాద సడలిపోయింది. వాళ్లలో వాళ్లు అతి చౌకరకపు హాస్యముతో అతిగా సంభాషించుకోవటము మొదలుపెట్టారు. చదివేసిన పత్రికలను అజాగ్రత్తగా పెట్టెలో దొర్లనిచ్చారు. ఈ మార్పును బంగారమ్మ గ్రహించటానికి ఎంతోసేపు పట్టలేదు. ఆమెకు ఇది రుచించక మనసులో వికారపెట్టింది. ఒక విధమైన అసహ్యము కలిగింది.

ఇది జరిగిన తరువాత సరిగా ఇరవై నిమిషాలపాటు ఆమె రైలులో కూర్చున్నది. స్టేషను రాకముందే సామానులన్నీ ఒకచోటికి చేర్చింది. రైలు ఆగగానే చప్పునదిగిపోయి దూరముగా నిలబడ్డది. ఒక యువకుడు వచ్చి సామానులన్నీ దింపించుకున్నాడు. రైలు కదులుతూ ఉండగా తోడి ప్రయాణీకురాలు "పిన్నిగారూ! ఆయన మీ అల్లుడా?" అని గట్టిగా కేకవేసి అడిగింది. బంగారమ్మ ముక్కు చిట్లించి ముఖము ప్రక్కకు తిప్పుకున్నది.

వాకిటిముందు బండి ఆగగానే కూతురు ఎదురుగావచ్చి తల్లిని లోపలికి తీసుకొని వెళ్ళింది. ఇంటినిండా బంధువులు కిటకిటలాడుతున్నారు. ఆడుకుంటున్న పిల్లవాడిని కూతురు ఎదురుగా తీసుకొని వచ్చింది. బంగారమ్మ వాడిని పలకరించకుండానే పెట్టెతీసి బిస్కట్ల డబ్బా చేతికిచ్చింది. దాని నందుకొని పిల్లవాడు పరుగెత్తాలని చూశాడు. కూతురు పట్టుకొని ఆపి "అమ్మమ్మరా వచ్చింది! అట్లా పారిపోతావేం?" అని కోపము చేసింది.

బంగారమ్మ మనస్సు చురుక్కుమన్నది.

పరధ్యానముతో భోజనాలయిన తరువాత సాయంత్రము అయిదుగంటలవరకూ పడుకొన్నది. కాఫీ త్రాగుతూ ఉండగా కూతురువచ్చి దగ్గరగా కూర్చున్నది. తెల్లవారితే పుట్టినరోజు పండుగ. పెద్ద విందు జరుగబోతున్నది. అతిథులు ఎంతోమంది రావలసిఉన్నది. వివరముగా తల్లితో చెప్పుతూ "మీ అల్లుడు చాలా సరదా పడుతున్నారమ్మా. పెద్ద ఎత్తులో దీనిని తలపెట్టారు. నాకేమీ తెలియటములేదు. రేపటి సంగతంతా నీవే చూసుకోవాలి." అన్నది.

బంగారమ్మ విని ఊరుకున్నది. అంతలో పిల్లవాడు వచ్చాడు. ఉదయము ఇచ్చిన బిస్కట్లు తాను తినగా మిగిలినవి స్నేహితులకు పంచియిచ్చాడు. వాటిరుచి తెలుసుకున్న తరువాత అమ్మమ్మను మళ్ళి మంచి చేసుకుందామని వచ్చాడు. పిల్లవాడు రాగానే తనతల్లి దగ్గర కూర్చుండ పెట్టుకుంటుందని కూతురు అనుకున్నది. బంగారమ్మ ఆ వైపే చూడలేదు. కూతురు ఊరుకోలేక "ఎందుకురా అమ్మమ్మదగ్గరగా వచ్చి నిలబడ్డావు? మళ్ళి బిస్కట్లు ఇస్తుందనుకున్నావా?" అని పిల్లవాడిని మందలించి "చూడవే అమ్మా! వీడి కొంటెతనము?" అని దగ్గరికి తీసుకున్నది.

బంగారమ్మ పొడినవ్వు నవ్వింది.

రాత్రి కూతురు అల్లుడితో అంటున్నది "మా అమ్మలో చాలా మార్పు వచ్చిందండీ. ఎవరితోనూ మాట్లాడకుండా ముభావముగా ఉంటున్నది. మధ్యాహ్నము నేను ఎంతోసేపు దగ్గరకూర్చుని రేపటి ఏర్పాట్లనుగురించి అడిగితే ఒక్కదానికైనా సమాధానము యివ్వలేదు."

"అంత యింట్లో ఒక్కతే ఉండలేక దిగులు పడిపోయినట్లుంది. ఇకనీ మనదగ్గరే ఉండిపొమ్మను" అన్నాడు అల్లుడు.

ప్రయాణపు బడలికలో ఉండికూడా బంగారమ్మ ఈ మాటలను శ్రద్ధగా ఆలకించింది.

మరునాడు బంగారమ్మ లేని ఉత్సాహాన్ని తెచ్చుకొని ఏర్పాట్లన్నీ స్వయముగా చేసింది. పిల్లవాడికి తాను తెచ్చిన బహుమతులన్నీ ఇచ్చింది. కూతురు చూస్తూ ఉండగా పిల్లవాడిని దగ్గరికి తీసుకున్నది.

బంగారమ్మకు ఈ కూతురి తరువాత సంతానము లేకపోవటమువల్లనూ - ఉన్న పిల్ల కాస్తా అత్తవారింటికి వెళ్ళిపోవటము

కుష్ఠం ★ బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స. క్యాటలాగు ఉచితము. వంపాలు జి. వి. రెడ్డి & కో. (రిజిష్టర్డు)

"భాస్కరాశ్రమము."

గోపాలపురం. తూర్పుగోదావరి.

నారసింహ లేహ్యము

బంగారము చేర్చబడినది. మేహము, [illegible], నిస్సత్తువ, శుక్ల నష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 రోజుల డబ్బి రు. 8-4-0 పోస్టేజి 15 అ.

పి. వి. వి. & కంపెని. "ఆయుర్వేదసమాజం"

పెరిదేపి- నెల్లూరు జిల్లా.

చేతనూ - దంపతులు ఇద్దరే ఉండవలసి వచ్చింది. చూసివాళ్ళకు ఆ దంపతులు కొత్తగా గృహస్థాశ్రమములో ప్రవేశించిన ట్లనిపించేది. మాతృధర్మము దైహికముగా గాని, మానసికముగా గాని, ఆమె నెక్కువ వత్తిడి చేయలేదు. అందుకు పెనిమిటి ఉద్యోగరీత్యా ఏడాదికొక ఊరు తిరగటముకూడా అనువైంది. ఎక్కడికి వెళ్ళినా 'ఆమె ఎట్లా ఉన్నదో చూడు' అని అందరూ అంటుంటే ఆమెకు మరీమరీ వినాలనిపించేది. ఆ మాటలు ఆమె కెంతో ఉత్సాహాన్ని ఇచ్చేవి. తరువాత ఆమె వితంతువైనా ఆ దుఃఖభారమువల్ల ఈ భావాలు అంతరించిపోలేదు. అందుచేత ఆమె తన అలంకారాలన్నీ తీసివేయలేదు; ఆకారము వికారముగా లేదు.

బంగారమ్మ మెరూనురంగు బార్డరు చీర కట్టుకున్నది. అతిథులను లోపలికి ఆహ్వానిస్తూ - వాళ్ళతో మాట్లాడుతూ - చాలా ఉత్సాహముగా తిరిగింది. అందరూ పిల్లవాడిని బహుమానాలిచ్చి దీవించారు. విందు సక్రమంగా జరిగింది. అతిథులందరూ వెళ్ళటము మొదలుపెట్టారు. వెళ్తూ ఒకావిడ "మీ అమ్మగారు వస్తారని చెప్పితివే - వచ్చారా?" అని కూతురిని అడిగింది.

కూతురు తల్లిని అందరికీ పరిచయము చేసింది.

"మీరేనా పిల్లవాడి అమ్మమ్మ! ఇంకా ఎవరో ననుకుంటున్నాను సుమా! మనమడు అచ్చు మీ పోలికే. మీరు ఏమీ అనుకోకండేం? మీకు మనమడు ఉండవచ్చునన్న ఊహ అయినా మాకు తట్టలేదు" అన్నారు ఇద్దరు ముగ్గురు ఆశ్చర్యపడుతూ.

కూతురు నవ్వింది. వాళ్లకెంత ఆశ్చర్యము కలిగిందో బంగారమ్మ మనసంత ప్రసంగిపోయింది. హృదయమెంతో భారమనిపించింది.

రాత్రి భోజనాలైనతరువాత బంగారమ్మ చల్లగాలికి ఒంటరిగా వెళ్ళి కూర్చున్నది. ఆమెను వదలుతూ అల్లుడి తలిదండ్రులు కూడా అక్కడికే వెళ్లి కూర్చున్నారు, పగటివిందు విశేషాలు మాట్లాడుకుంటున్నారు.

పిల్లవాడు అక్కడికి తప్పటడులు వేస్తూ ఒక పెద్ద ఏనుగుబొమ్మను ఎత్తుకొని వచ్చాడు. వచ్చీరానిమాటలు మాట్లాడుతూ ఎదురుగా నిలబడ్డాడు.

బంగారమ్మకు వాడిని చూడగానే ముద్దనిపించింది. ప్రేమతో వాడివంక చూసింది. దగ్గరికి రమ్మని చేతులు చాచింది.

అంతలో తాతగారు "అబ్బాయీ! ఆ బొమ్మ నాకిస్తావురా?" అన్నారు.

"నీకియ్యను. అమ్మమ్మకిస్తా"నన్నాడు. ఏ పురుగో కుట్టినట్టుగా - చాచిన చేతులను బంగారమ్మ దబ్బున వెనుకకు లాగుకొన్నది.

మరునాడు బంధువులందరూ వెళ్లారు. బంగారమ్మను కూతురు వెళ్లనివ్వలేదు.

అంత వైభవముగా పుట్టినరోజు జరిగిన వారానికే పిల్లవాడికి పెద్దజ్వరము వచ్చింది. నాలుగుదినాలయినా తిరుగుముఖము కాలేదు. డాక్టరు మందు ఇస్తున్నాడు. కూతురూ అల్లుడూ చాలా భయపడిపోయారు. ఒకరాత్రి పిల్లవాడికి మరీ ఎక్కువచేసింది. పిల్లవాడి తల్లిని సమాధానపరచటము చాలా కష్టమైపోయింది. కూతురు పడుతున్న బాధకు బంగారమ్మ తల్లడిల్లిపోయింది. కూతురిని ఊరడించాలనీ - తన హృదయానికి హత్తుకోవాలనీ ఆమె మనసు ఆరాటపడ్డది. తీరా గదిముందరికి వచ్చేసరికి పిల్లవాడు 'అమ్మమ్మా?' అని పిలిచిన పిలుపు వినబడ్డది. ఎవరో తనను తరిమివేసినట్లుగా బంగారమ్మ ఆ గదిలోనుంచి పరుగెత్తింది. కూతురు గదిదాటి ఇవతలికి వచ్చిన తరువాత బంగారమ్మ ఆమెను కౌగలించుకొని ఏడ్చింది. తన కూతురు కంటినిండా నిద్రపోయి - కడుపునిండా అన్నము తిని వారము దినాలు కావచ్చింది! బంగారమ్మకు దుఃఖము పొంగుకుంటూ వచ్చింది.

ఆరాత్రి డాక్టరు పిల్లవాడిని చూడటానికి వచ్చి "పిల్లవాడిదగ్గర తల్లిని ఎప్పుడూ ఉండనీయకండి. అట్లా ఉంటే ఆమె కేదయినా జబ్బుచేస్తుంది" అన్నాడు.

కూతురు పడుతున్న ఆవేదనను బంగారమ్మ చూడలేకపోయింది. మనసు చిక్కబట్టుకొని పిల్లవాడిదగ్గర కూర్చున్నది. పిల్లవాడు కళ్లుమూసుకొని పడుకున్నాడు. మందువేళయింది. లేపి ఇవ్వటము మంచిదా - కాదా అని మందు సీసా చేత బట్టుకొని ఆలోచిస్తూ గడియారమువంక చూస్తున్నది.

"అమ్మమ్మా!" పిల్లవాడు హీనస్వరముతో పిలిచాడు. బంగారమ్మ మనసులో ముళ్లకంప కదిలినట్లయింది.

వచ్చినప్పటినుండీ పిల్లవాడు ఆ చిన్న ఎర్రటి పెదవులతో తేనెలొలికిస్తూ మాట్లాడుతూ ఉంటే ఆమెకు హృదయంగమముగానే ఉన్నది. కూతురు ఆ పిల్లవాడిని చూసుకొని మురుస్తుంటే ఆమె హృదయములో ఆనందము వెల్లువలైపారేది. తన పెనిమిటి దురదృష్టవశము చేత ఈ ఆనందాన్ని అనుభవించలేకపోయినాడు. తానుమాత్రం ఆనందిస్తున్నది. కాని ఆ పిలుపు - 'అమ్మమ్మా!' అన్న ఆ పిలుపు - ఆమె గుండెలో చిచ్చుపెట్టినట్లవుతున్నది. మనమలను ఎత్తుకోటాన్ని అందరూ ఎంతో అదృష్టముగా ఎంచుకుంటారు; కాని ఆభావము బంగారమ్మ ఎదలో జ్వాలలను రెచ్చగొడుతున్నది. పిల్లవాడు మళ్ళీ "అమ్మమ్మా!" అన్నాడు జాలిగొలిపేటట్లుగా చూస్తూ.

బంగారమ్మ అదిరిపడి తన దేహాన్ని క్రిందినుంచి మీదివరకూ ఒక్కసారి చూసుకున్నది. పిల్లవాడు పిలిచే ప్రతి పిలుపులోనూ ఆమె దేహదారుఢ్యమును యౌవనమును నశింపచేసే శక్తి ఉన్నట్లుగా ఆమెకు తోచనారంభించింది. పటిష్టముగా ఉన్న ఆమె దేహము ముడతలుపడి, నరములు పైకి తేలినట్లు నిండుగా ఉన్న ఆమె చెంపలు గుంటలు పడినట్లు-గట్టిగా తెల్లగా ఉన్న పళ్లన్నీ ఊడిపోయినట్లు రాలిపోయినట్లు - నల్లగా నిగనిగలాడే ఆమె కురులు నెరసినట్లు-తిన్నగా ఉన్న వెన్ను వంగిపోయినట్లు—భావపరంపర ఆమె మనసులో దొర్లిపోయింది. చెమటలు పట్టుతప్పి మందుసీసా చేతిలోంచి జారి నేలమీదపడ్డది.

ఆ చప్పుడు విని అదిరిపడి కూతురూ అల్లుడూ పరుగెత్తుకొని వచ్చారు. బంగారమ్మ దేహము వణుకుతూ ఉండగా చూసి కూతురు తల్లిని గదిలోనుంచి బైటికి తీసుకొని వచ్చింది.

రెండుదినాల తరువాత పిల్లవాడికి కాస్త నెమ్మదించింది. కూతురూ అల్లుడూ మామూలుగా మాట్లాడుకుంటూ ఉదయపువేళ పిల్లవాడి మంచముదగ్గర కూర్చున్నారు. 'తల్లి కాఫీ తీసుకొని వస్తుందిగదా' అని కూతురు ఎదురుచూస్తున్నది. ఎనిమిది గంటలు దాటింది. కూతురులేచి తల్లిని పిలుస్తూ ఇల్లంతా వెదకింది. తల్లి పడుకునే గదిలోకి వెళ్ళిచూడగా బల్లమీద ఉత్తరము పెట్టి ఉన్నది.

"అమ్మాయీ!

మిమ్మల్ని నిద్రనుంచి లేపటమెందుకని మీకు చెప్పకుండానే వెళ్ళిపోతున్నాను. సంసారములో ఉన్న బంధాలమీద విరక్తి కలిగింది. వైద్యాలయములో నర్సుగా ఉండాలని ఎంతకాలమునుంచో నాకు కోరిక. నేను వేరే విల్లు వ్రాయనవసరం లేదు. నీ కొడుకే నా ఆస్తికి సర్వాధికారి.

బంగారమ్మ."

ఉత్తరము చదువుకొని "నా అమ్మకు బొత్తిగా ధైర్యములేదు" అన్నది కూతురు కన్నీళ్లు తుడుచుకుంటూ పెనిమిటితో. ★

డాన్క్విక్ సెట్
వెల రెండురూపాయలు
తపాల ఖర్చు ప్రత్యేకం.
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు-1.